కార్యకర్తలే వైఎస్సార్‌సీపీ బలం

• మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

వింజమూరు/కొండాపురం(ఉదయగిరి): వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే బలయమని, పార్టీ కోసం పనిచేసే ప్రతిఒక్కరికీ అండగా ఉంటానని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా వింజమూరు, కొండాపురం మండల కేంద్రాల్లో మండలస్థాయి విస్తృత సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ కష్టకాలంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయం జరుగుతుందన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన ఏకైక వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే.. మోసపు మాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిన చంద్రబాబుకు మధ్య తేడా ఏంటో ప్రజలు గుర్తించాలన్నారు. దేశ చరిత్రలోనే చంద్రబాబు లాంటి దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. ఎన్నికలకు ముందు 143 హామీలిచ్చి ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలుపరచలేదన్నారు. 14 నెలల్లో ఒక్కరికీ కొత్త పింఛను మంజూరు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా విస్మరించి వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని పోలీసులను ఉపయోగించి దొంగ కేసులు బనాయిస్తూ అరాచక పాలన సాగిస్తోందన్నారు. 2029లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పుడు వైఎస్సార్‌సీపీ నేతలను ఇబ్బందిపెడుతున్న ప్రతి వ్యక్తినీ గుర్తుపెట్టుకొని అంతకంతకు చెల్లిస్తామన్నారు. నియోజకవర్గంలో త్వరలోనే గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి బాబు చేసిన మోసాలను గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ –మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు రేవునూరు శ్రీనివాసులురెడ్డి, చిమిలి రవీంద్ర, జెడ్పీటీసీ సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి, పార్టీ నేతలు పల్లాల కొండారెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, డేగా వంశీ, షేక్.అలీఅహ్మద్, రొడ్డా కొండయ్య, మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, లెక్కల విజయభాస్కర్‌రెడ్డి, ఆనంగి శ్రీనివాసులు, నాగమణి, కొండాపురం మండల నేతలు వేమిరెడ్డి మల్లికార్జున, యడ్లవల్లి వెంకట రమణయ్య, మన్నెం వెంకటసుబ్బయ్య, ఎరజాల మాల్యాద్రి, దార్ల గోపి, మేరం బలరామిరెడ్డి, పి.కమలాకర్, లెక్కల వెంకటరమణయ్య పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన నేతలు, కార్యకర్తలు

కూటమి మోసాలను ఎండగట్టాలి

ఆత్మకూరు: 14 నెలల కూటమి పాలన మోసాలతో సాగిందని, వాటిని క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ', రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో పోస్టర్లు, క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరణ కార్యక్రమం పట్టణంలోని విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆదిశేషయ్య, మున్సిపల్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తొలుత పార్టీ ముఖ్య నాయకుల అరెస్టులకు నిరసనగా నల్లరిబ్బన్లు ధరించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తప్పుడు కేసులతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. విమర్శించినందుకు ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి చేయడం 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేదన్నారు. గత వైఎస్సార్‌సీపీ పాలనలో సచివాలయాల వ్యవస్థ, వాటిలో లక్షలాది మందికి ఉద్యోగులు, వలంటీర్ వ్యవస్థ, సుపరిపాలన గుర్తుకొస్తాయని, ప్రస్తుత చంద్రబాబును గుర్తుచేసుకుంటే మోసం, మాట తప్పడం, దాడులు తప్ప మరేమీ గుర్తుకు రావని ఎద్దేవా చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగంతో కక్షసాధింపు చర్యలు తప్ప.. ఈ ప్రభుత్వం సాధించిన ప్రగతి ఏమిటని నిలదీశారు. త్వరలో నియోజకవర్గ స్థాయిలో మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చెరుకూరి కామాక్షయ్య నాయుడు, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఎ.సుబ్బారెడ్డి, నాయకులు సురేంద్రరెడ్డి, నారాయణరెడ్డి, కల్పనారెడ్డి, హేమా, రహీం, కలాం, సీహెచ్ వెంకటేశ్వర్లు, బాలచెన్నయ్య, నందవరం ప్రతాప్, తోడేటి మణి, జమ్రు, ఖాజారసూల్, అశోక్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.



చంద్రబాబు మేనిఫెస్టో రీకాలింగ్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించిన పార్టీ నాయకులు


• **సోమశిల:** అనంతసాగరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ పోస్టర్లను మండల నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి, జిల్లా యాక్టివిస్ట్ సెక్రటరీ బత్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అల్లంపాటి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



సోమశిల: అనంతసాగరంలో..

క్లుప్తంగా

శాకంబరి అలంకరణలో ఇష్టకామేశ్వరి



సీతారామపురం: ఆషాఢ మాసం సందర్భంగా ప్రాచీన శైవక్షేత్రమైన సిద్దేశ్వరంలో ఇష్టకామేశ్వరి అమ్మవారు మంగళవారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నెల్లూరుకు చెందిన భక్తులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అలాగే పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఆర్థిక సాయం అందజేత



ఆత్మకూరురూరల్: మండలంలోని నువ్వూరుపాడు ఎస్సీకాలనీలో దేవరపాటి రఘు కుటుంబసభ్యులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు గడ్డం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక నాయకులు దేవరపాటి మాల్యాద్రి, తిరుపాలు, మాధవ్, చిన్న పెంచలయ్య, బట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏడీఏగా లక్ష్మీమాధవి బాధ్యతల స్వీకరణ



సిబ్బందితో సమీక్షిస్తున్న ఏడీఏ లక్ష్మీమాధవి

ఉదయగిరి : ఉదయగిరి వ్యవసాయ సబ్ డివిజన్ రెగ్యులర్ సహాయ వ్యవసాయ సంచాలకురాలిగా జి.లక్ష్మీమాధవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె జిల్లా వనరుల కేంద్రంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌గా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు చెన్నారెడ్డి, సునీల్, కవిత, మదన్, సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యదర్శుల నియామకం

ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు పట్టణానికి చెందిన బీజేపీ నాయకుడు కరటంపాటి సుధాకర్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఉత్సాహంతో పని చేస్తానని తెలిపారు.

• **జలదంకి:** మండలానికి చెందిన శ్రీనాథ్‌రెడ్డి బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈయన గతంలో జలదంకి మండల బీజేవైఎం అధ్యక్షుడిగా, ఉదయగిరి నియోజకవర్గ బీజేవైఎం కన్వీనర్‌గా, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పలు బాధ్యతలు నిర్వహించారు.

నేడు సీపీఐ మహాసభ

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు డివిజన్ స్థాయి సీపీఐ మహాసభ పట్టణంలోని రవితేజ కల్యాణ మండపంలో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మధు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

సీహెచ్‌సీలో తాగునీటి అవస్థలు



నిరుపయోగంగా తాగునీరు అందించే వాటర్ కూలర్లు



మరమ్మతులకు గురైన మోటార్

ఉదయగిరి రూరల్: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత 15 రోజులుగా విద్యుత్ మోటారు మరమ్మతులకు గురవడంతో వైద్యశాలకు వచ్చే రోగులు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. వైద్యశాలలో రోగుల సౌకర్యార్థం రెండు విద్యుత్ మోటార్లను అమర్చారు. అయితే అందులో ఓ మోటార్ 15 రోజుల క్రితం మరమ్మతులకు గురైంది. ఫలితంగా వైద్యశాలలో తాగేందుకు నీరు లేక, మరుగుదొడ్లలో కూడా నీరు రాక రోగులు పడే బాధలు అన్నీ ఇన్నీ కావు. రోగులు నగదు వెచ్చించి తాగునీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. వైద్యశాలలో నీరు లేకపోతే ఇబ్బందులు ఎలా ఉంటాయో అధికారులకు తెలియదా అని పలువురు రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై వైద్యశాల డీడీఓ ప్రశాంత్ దృష్టికి తీసుకెళ్లగా మోటార్ 15 రోజుల క్రితం మరమ్మతులకు గురైందని, దానిని బాగు చేయించేందుకు వైద్యశాలలో నిధులు లేవన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లామని, మోటార్ మరమ్మతులకు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

రేషన్ సరుకులు సకాలంలో అందాలి

ఉదయగిరి: మండలంలోని చౌక దుకాణాల డీలర్లు లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందించాలని తహసీల్దార్ ఎల్.రామ్మోహన్ అన్నారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్డుదారునికి ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. చౌకదుకాణాల పరిధిలోని దివ్యాంగులు, వృద్ధులకు డీలర్లు ఇంటికి వెళ్లి సరుకులు అందించాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ షాజియా, డీలర్లు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌పై జాగ్రత్తలు అవసరం

ఉదయగిరి రూరల్: ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడకుండా ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఫ్లోరోసిస్ నివారణాధికారిణి డాక్టర్ దివ్య, గండిపాళెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి శివకల్పన అన్నారు. ఉదయగిరిలో గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో వారు మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్లోరైడ్ నీటితో పండించిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడతారన్నారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో సర్వే చేసి ఫ్లోరోసిస్ బారిన పడిన వారిని గుర్తించాలన్నారు. అనంతరం ఫ్లోరోసిస్ బాధితులకు ప్రభుత్వం ద్వారా అందించే ఉపకరణాల గురించి వివరించారు. అలాగే ఆర్లపడియ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫ్లోరోసిస్‌పై అవగాహన కల్పించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ శివకుమారి, హెచ్‌ఈ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారిణి దివ్య

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

• వ్యక్తికి గాయాలు

చేజర్ల(సోమశిల): చేజర్ల మండల పరిధిలోని యనమదల గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొని ఓ వ్యక్తికి గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. మండలంలోని ఎర్రబల్లి గ్రామానికి చెందిన చింతా తిరుమలరావు అనే వ్యక్తి సచివాలయ పనుల నిమిత్తం యనమదలకు వెళ్తుండగా ఎదురుగా కలువాయి వైపు నుంచి వేగంగా వస్తున్న బస్సు మలుపు వద్ద బైక్‌ను ఢీకొనగా తిరుమలరావు కుడికాలు పూర్తిగా విరిగిపోయి, అక్కడక్కడ గాయాలు కాగా వెంటనే 108 ద్వారా పొదలకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరులోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించినట్లు సమాచారం.



యువకుడి అరెస్ట్

ఆత్మకూరు: బాలికపై లైంగికదాడి కేసులో పట్టణంలోని ఏసీఎస్సార్ కాలనీకి చెందిన ప్రణవ్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్సై జిలానీ మంగళవారం తెలిపారు.

నిందితుడిని కోర్టుకు హాజరు పరచడంతో రిమాండ్ విధించారని ఆయన పేర్కొన్నారు.

'పై' ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన



గణితంలో 'పై' అనే స్థిరాంకానికి ఎనలేని ప్రాధాన్యత ఉంది. ఈ క్రమంలో మంగళవారం 'పై' ఉజ్జాయింపు దినోత్సవం సందర్భంగా అనంతసాగరం మండలంలోని చిలకలమర్రి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 'పై' ఆకారంలో కూర్చుని చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి వికాసానికి గణితం గణనీయ సహాయం చేస్తోందన్నారు. ఉపాధ్యాయులు మహేష్, ధనుంజయ, రమణ రాజు, మదీనా, మాధవి, నాగ మురళి, పెద్దయ్య పాల్గొన్నారు. – సోమశిల

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

దగదర్తి: మండల పరిధిలోని రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దార్ పి.కృష్ణ తెలిపారు. రెవెన్యూ సమస్యలపై మనుబోలుపాడు పంచాయతీలో ఆయన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, రేషన్‌కార్డు, ఇళ్ల స్థలాల మంజూరుతో పాటు పలు సమస్యలపై ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. టీడీపీ నేత పమిడి రవికుమార్‌చౌదరి పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

ఉదయగిరి రూరల్: మండలంలోని గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ–2 తోట శ్రీనివాసులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతుల వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. హెచ్‌ఎం జ్యోతి పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' నేడు

దుత్తలూరు: దుత్తలూరులోని జేఎస్సార్ ఫౌండేషన్ కార్యాలయంలో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు పార్టీ కల్చరల్ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కండ్లగుంట వెంకటరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరవుతారని, మండలంలోని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అన్ని విభాగాల అనుబంధ సంఘ నాయకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

• **వరికుంటపాడు:** వరికుంటపాడులో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని బుధవారం ఉదయం పది గంటలకు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొంటారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కిలో పొగాకు గరిష్ట ధర రూ.280

కలిగిరి: కలిగిరిలోని పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం కిలో పొగాకు గరిష్ట ధర రూ.280 లభించింది. జనరల్ క్లస్టర్‌కు చెందిన రైతులు 541 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకురాగా 433 బేళ్లను కొనుగోలు చేయగా వివిధ కారణాలతో 108 బేళ్లను తిరస్కరించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణాధికారి శివకుమార్ మాట్లాడుతూ కిలో పొగాకు గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.160 పలుకగా, సరాసరి కిలో పొగాకు రూ.191.12 లభించిందన్నారు. వేలంలో 19 కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు.

ప్రమాదాల నివారణకు..

ఆత్మకూరు: మున్సిపల్ పరిధిలోని ఏఎస్‌పేట అడ్డరోడ్డు ఆర్చి వద్ద ప్రమాదాలు చోటుచేసుకోకుండా మంగళవారం అధికారులు, సిబ్బంది స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. గత నెలలో ఆ ప్రాంతంలో వరుసగా మూడు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని నలుగురు మృతిచెందడం, ఐదుగురు గాయపడిన విషయం తెలిసిందే. ఈక్రమంలో పలు శాఖల అధికారులు పరిశీలించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారిస్తామని పేర్కొన్నారు. ఆర్ అండ్‌బీ అధికారి అమానుల్లా ఖాన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసమూర్తి, యాసిన్ పాల్గొన్నారు.



వైభవంగా జాతర

సంగం: సంగం చెక్‌పోస్ట్ సెంటర్ వద్దనున్న మాతా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జాతర మహోత్సవం వైభవంగా జరుగుతోంది. ఈ క్రమంలో మంగళవారం ఆఖరిరోజు కావడంతో అమ్మవారికి చందనాలంకారం గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పొంగళ్లు పెట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు హోరాహోరీగా సాగాయి.





మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

అల్లూరు: ప్రతిఒక్కరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అల్లూరు ఎస్సై శ్రీనివాసరెడ్డి తెలిపారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై మండల పరిధిలోని నార్తుమోపూరులో ఉన్న శ్రీచైతన్య హైస్కూల్లో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ.. ఆరోగ్యకరంగా జీవించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, అమ్మకం, రవాణా తదితర సమాచారం ఎవరికి తెలిసినా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఖాజా రహంతుల్లా, ప్రిన్సిపల్ శివకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శ్రీనివాసరెడ్డి

ఆత్మీయ సన్మానం



ఉదయగిరి రూరల్: శకునాలపల్లి సచివాలయంలో..

ఉదయగిరి రూరల్: మండలంలోని శకునాలపల్లి సచివాలయంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన ఉద్యోగులకు మంగళవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. స్థానిక సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో శకునాలపల్లి, పుల్లాయపల్లి సర్పంచ్‌లు కె.వెంకటేశ్వరరెడ్డి, కె.శ్యామలాదేవి కృష్ణారెడ్డి, ఎంపీడీఓ అప్పాజీ పాల్గొని, వారి సేవలను కొనియాడారు.



ఆత్మకూరు సచివాలయంలో..

• **ఆత్మకూరు:** పట్టణంలోని మండల రిసోర్స్ సెంటర్ సచివాలయంలో పలువురు సిబ్బంది ఇటీవల బదిలీ కావడంతో వారిని, నూతన ఉద్యోగులను వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎండీ ముజీబ్ మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రమీల, కౌన్సిలర్ వేణు, మీరా మొహిద్దీన్, షహీదుల్లా, సచివాలయ డీడీఓ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌పురం ఎంపీడీఓగా సాయిప్రసాద్

సీతారామపురం: మర్రిపాడు మండలంలో డిప్యూటీ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న సాయిప్రసాద్‌కు పూర్తి అదనపు బాధ్యతలతో సీతారామపురం ఎంపీడీఓగా మంగళవారం నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన త్వరలో ఇక్కడ బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికారిక సమాచారం.

శెట్టిసముద్రంలో ఐద్వా మహాసభ

మర్రిపాడు: ఐద్వా మహిళా సంఘం నాలుగో మండల మహాసభ మర్రిపాడు మండలం శెట్టిసముద్రం ఆశ్రమం వద్ద మంగళవారం నిర్వహించారు. ఐద్వా సంఘ నాయకురాలు గౌరవం శ్యామలమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మూలి ప్రమీల, ఖాసీంబి, సమీప గ్రామాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మురుగు కాలువలో పూడికతీత

ఉదయగిరి: పట్టణంలోని దిలావర్‌భాయి వీధి పాఠశాల సమీపంలో ఉన్న మురుగు కాలువలో మంగళవారం పూడికతీత పనులను అధికారులు చేపట్టారు. సర్పంచ్ పి.సామ్రాజ్యం, ఉపసర్పంచ్ హుస్సేన్, డిప్యూటీ ఎంపీడీఓ, కరిముల్లా పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

సోమశిల: అనంతసాగరం మండలంలోని మినగల్లు పంచాయతీ లక్కరాజుపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ మంగళవారం పరిశీలించారు. పంట కాలువ పూడికతీత పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మేరకు రోజువారీ వేతనం రూ.307 పొందాలంటే తప్పనిసరిగా కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు.

విద్యాసామగ్రి పంపిణీ

అల్లూరు: అల్లూరు పేటలో ఉన్న శిరిడీ సాయిబాబా మందిర కమిటీ సభ్యులు స్థానికంగా ఉన్న పలు పాఠశాలల్లో విద్యాసామగ్రిని మంగళవారం అందజేశారు. కమిటీ సభ్యులు వెంకటశేషారెడ్డి, ఎం.రమణారెడ్డి, పి.మధుసూదన్‌రెడ్డి, డి.బ్రహ్మానందం, వి.నాగేశ్వరరావు, కె.కార్తీక్, బి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.